
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రంగారెడ్డి
5 జిల్లా వార్తలు
శనివారం 9 ఆగస్టు 2025



వరాలివ్వమ్మా.. వరలక్ష్మి



శ్రావణ శుక్రవారం నేపథ్యంలో వరాలను ప్రసాదించే వరలక్ష్మీ వ్రతాలను మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారి విగ్రహాలు, చిత్ర పటాలను పూలు, నగలు, రూపాయల నోట్ల హారాలతో అలంకరించి... చీర, పండ్లు, పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. ఐశ్వర్యం, సౌభాగ్యం, సంతానం, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని మొక్కుకున్నారు. కొందరు దంపతులు పూజారులతో వ్రతాన్ని ఆచరించి, నైవేద్యాన్ని సమర్పించారు. తోటి ముత్తైదువులను పిలిచి వారికి వాయినాలు ఇచ్చి ఆశీర్వాదం తీసుకున్నారు. అలాగే ఆలయాలలో నిర్వహించిన వరలక్ష్మీ వ్రతాలలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆమనగల్లు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి)



సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహిస్తున్న మహిళలు



ఆమనగల్లులో జోరుగా రాఖీల విక్రయాలు

అనురాగాల 'రక్షాబంధన్'

శ్రావణ మాసంలో వచ్చే పండుగల్లో 'రాఖీ' ఎంతో ప్రత్యేకమైనది. చిన్నా పెద్ద తేడా లేకుండా రక్షాబంధన్ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. సంస్కృతి సంప్రదాయాలు వేరైనా దేశమంతా ఒకేరోజు.. ఒకేవిధంగా జరుపుకునే ఏకైక పండుగ రాఖీ. ఆడపడుచులంతా తమ సోదరులకు హారతి ఇచ్చి సర్వకాల సర్వావస్థల్లో రక్షణగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తూ రాఖీలను కడతారు. తర్వాత స్వీట్లు తినిపించుకుంటారు. సోదరి రాఖీ కట్టిన తర్వాత సోదరుడు కానుకలు అందజేసి ఆ రోజంతా కుటుంబ సభ్యులు ఆనందంగా గడుపుతారు. పండుగ సందర్భంగా మార్కెట్లలో రాఖీల కొనుగోళ్లు జోరుగా సాగుతున్నాయి. సోదరుల కోసం రాఖీలు కొనడానికి యువతులు, మహిళలు భారీగా తరలిరావడంతో మార్కెట్లు కిటకిటలాడుతున్నాయి. నాణ్యత, డిజైన్లను బట్టి రాఖీలను రూ.20 నుంచి రూ.100 వరకు అమ్ముతున్నారు.

- రంగారెడ్డి అర్బన్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి)



విద్యుత్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

విద్యుత్ సమస్యలు తలెత్తనీయొద్దు

» ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ నియోజకవర్గంలో వ్యవసాయానికి సంబంధించి విద్యుత్ సమస్యలు తలెత్తనీయొద్దని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొన్నటి వరకు నియోజకవర్గంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, పోల్స్, వైర్లు లేక రైతులు ఇబ్బందులు పడుతున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి వాటిని మంజూరు చేయించిన విషయాన్ని గుర్తు చేశారు. పాడైన ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో విద్యుత్తు శాఖ డీఈ, ఏడీఈ, ఏఈలు పాల్గొన్నారు. అలాగే మిషన్ భగీరథ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో తాగు నీటి సమస్య రానీయొద్దని డిమాండ్‌కు తగినట్లు నీటి సరఫరా చేయాలన్నారు. పైప్‌లైన్ల లీకేజీలుంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. పట్టణంలో ఎక్కడైనా అండర్ గ్రౌండ్ ద్వారా కేబుల్ లైన్ల ఏర్పాటుకు అనుమతులిచ్చే ముందు సంబంధింత శాఖ అధికారులు జాగ్రత్తలు వహించాలని సూచించారు.



యాచారం సొసైటీలో యూరియాను కొంటున్న రైతులు


జోరుగా యూరియా కొనుగోళ్లు

యాచారం, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): యాచారం మండలంలో శుక్రవారం యూరియా కొనుగోళ్లు జోరుగా సాగాయి. రైతులు పెద్దఎత్తున సొసైటీ కార్యాలయానికి తరలివచ్చి ఒక్కరోజే 550 బస్తాల యూరియాను తీసుకెళ్లారు. గురువారం సాయంత్రం నుంచి రాత్రి వరకు మోస్తరు భారీ వర్షం కురవడంతో పత్తి పంటకు యూరియా వేయడానికి రైతులు సిద్ధమయ్యారు. ట్రాక్టర్లు, ఆటోలలో గ్రామాలకు తరలించారు. మరో 1100 బస్తాల యూరియా రెండు రోజుల్లో వస్తుందని సీఈవో నాగరాజు చెప్పారు.

ప్రైవేట్ ఫీజులుం!

జూనియర్ కాలేజీల్లో జోరుగా విద్యా వ్యాపారం

జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కాలేజీల్లో ఫీజుల దోపిడీ కొనసాగుతోంది. ఇంటర్ కళాశాలల్లో విద్యా వ్యాపారం మూడు పువ్వులు.. ఆరు కాయలుగా సాగుతోంది. అనుమతులు లేకున్నా... వసతులు కల్పించకుండా కాలేజీలు, హాస్టళ్లను నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షలాది రూపాయలు దోచేస్తున్నారు. ఐఐటీ, నీట్, జేఈఈ తదితర కోర్సుల పేర్లు చెప్పి పెద్ద మొత్తంలో ఫీజులు గుంజుతున్నారు. ఇంత జరుగుతున్నా ఇంటర్ బోర్డు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇంటర్ కాలేజీలపై ఇప్పటికైనా దృష్టిసారించి ఫీజుల కట్టడికి, వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



- అడ్డగోలు దోపిడీ చేస్తున్న యాజమాన్యాలు
- అనుమతులు లేకుండా హాస్టళ్ల నిర్వహణ
- ఇరుకైన గదుల్లో ఇబ్బందుల్లో విద్యార్థులు
- పట్టించుకోని ఇంటర్ బోర్డు అధికారులు



రంగారెడ్డి అర్బన్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ ప్రైవేట్ కళాశాలల్లో యాజమాన్యాలు దోపిడీకి అధికారులు గేట్లు ఎత్తేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా కళాశాల హాస్టళ్ల నిర్వహించడంపై విమర్శలు వస్తున్నాయి. జిల్లాలో 11 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, 214 ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలు ఉన్నాయి. ప్రైవేట్ కాలేజీలు చాలా వరకు పర్మిషన్ లేకుండానే హాస్టళ్లను నిర్వహిస్తున్నారు. అనుమతులున్న వాటిల్లో ఒక్కో హాస్టల్‌లో 2-3 వేల మంది విద్యార్థులు ఉంటున్నారు. ఒక్కో గదిలో ఆరు నుంచి ఎనిమిది మంది ఉంచుతున్నారు. వీరందరికీ ఒక్కటే మూత్రశాల, మరుగుదొడ్డి, స్నానాల గది ఉండటంతో ఉదయం 4 గంటలకే నిద్ర లేచి క్యూ కడుతున్నారు. కాలేజీ, హాస్టల్ ఫీజులతో

మిగతా 8వ పేజీలో...

నిబంధనలకు తూట్లు

ఇంటర్మీడియట్ బోరు నిబంధనల ప్రకారం కళాశాలకు ఆట, వాహనాల పార్కింగ్, స్థలాలు, అగ్నిమాపక శాఖ నుంచి ఎన్‌వోసీ ఉండాలి. బాల బాలికలకు వేర్వేరుగా మరుగుదొడ్డి, స్నానపు గదులు ఉండాలి. ల్యాబ్, లైబ్రరీ సౌకర్యాలు ఉండాలి. వీటితో పాటు సైన్స్ విభాగానికి సంబంధించి రెండు వేల చదరపు అడుగులు, ఆర్ట్స్ విభాగానికి 1200 చదరపు గదులు ఆటస్థలం ఉండాలి. ఈ నిబంధనలు ఎక్కడా అమలు కావడం లేదు. మామూళ్లకు అలవాటు పడిన అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేసి అంతా ఒకే అంటూ కార్పొరేట్, ప్రైవేట్ కళాశాలలకు వత్తాసు పలుకుతున్నారు.

ఇంటర్ బోర్డు అధికారులు పట్టించుకోవడం లేదు



కార్పొరేట్ కాలేజీలు ఇష్టారీతిన ఫీజులు వసూలు చేస్తున్నాయి. విద్యార్థులను అడ్డగోలుగా దోచుకుంటున్నాయి. ఫీజులను వాయిదాల్లో చెల్లించే అవకాశం కూడా ఇవ్వడం లేదు. ఇంటర్ బోర్డు నియంత్రణలో ఈ కాలేజీలు ఉన్నాయా లేవా అనే అనుమానం కలుగుతోంది. అనుమతి ఇచ్చే వరకే ఇంటర్ బోర్డు పరిమితం అవుతుంది. ఇంటర్ బోర్డు అధికారులు ఇప్పటికైనా ఫీజుల నియంత్రణపై దృష్టి సారించాలి. రాష్ట్ర ప్రభుత్వం పటిష్ఠమైన ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకొచ్చి కాలేజీల దోపిడీని అరికట్టాలి.

కె. రాజేష్, పీడీఎస్‌యూ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

మొయినాబాద్, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి) నిరుద్యోగుల కోసం ఏర్పాటు చేస్తున్న స్వయం ఉపాధి ఉచిత శిక్షణ పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ చిలుకూరు డైరక్టర్ మహమ్మద్ అలీఖాన్ తెలిపారు. ఎస్‌బీఐ ఆధ్వర్యంలో కారుడ్రైవింగ్, మొబైల్, సీసీటీవీ రిపేరింగ్, బైక్‌మెకానిక్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్- మల్కాజ్‌గిరి జిల్లాకు చెందిన అక్షరాస్యులైన అభ్యర్థులు (18 నుంచి 45 సంవత్సరాల వయసు) అర్హులని చెప్పారు. శిక్షణ కాలం 30 రోజుల పాటు ఉచిత భోజన వసతి కల్పిస్తారని తెలిపారు. ఈనెల 11 నుంచి శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని, ఆసక్తిగల వారు నేడు (శనివారం) ఫోన్ ద్వారా, లేదా నేరుగా చిలుకూరు మహిళా ప్రాంగణం ఆవరణలోని తమ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 9550606019, 8500165190, 7981951167 నంబర్లలో సంప్రదించాలన్నారు.

హక్కుల సాధనకు బీసీలు ఏకం కావాలి

షాబాద్, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): బీసీలు సంఘటితమై హక్కుల కోసం పోరాడుదామని బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ అన్నారు. మండల పరిధిలోని బోడంపహాడ్‌లో శుక్రవారం బీసీ సేన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాజా వెంకటేష్, ఉపాధ్యక్షులుగా లింగం, ప్రసాద్ లను ఎన్నుకున్నారు. కృష్ణ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు సత్తా చాటాలన్నారు. మండల యూత్ అధ్యక్షుడు బండ అజయ్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హిమాయత్ సాగర్ డ్యామ్ గేట్ల నుంచి వస్తున్న నీరు



మరో రెండు రోజులు..

- వానలకు ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు
- హిమాయత్‌సాగర్ నాలుగు గేట్లు ఎత్తివేత
- నీటి ప్రవాహాన్ని పరిశీలించిన కలెక్టర్ నారాయణరెడ్డి
- అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచన
- లోతట్టు ప్రాంతాల ప్రజలను తరలించాలని ఆదేశాలు

ఉమ్మడి జిల్లాలో భారీ వర్షాలు



హిమాయత్‌సాగర్ వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

రంగారెడ్డి అర్బన్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా వాసులకు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం రాజేంద్రనగర్ మండలంలోని హిమాయత్ సాగర్ చెరువు నాలుగు గేట్లను ఎత్తిన సందర్భంగా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. గేట్లను, చెరువులోని నీటి సామర్థ్యాన్ని పరిశీలించారు. నాలుగు గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదిలినందున పరివాహక ప్రాంతాల్లో వాస్తవ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. రానున్న రెండు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సామాజిక మాధ్యమాలలో అవగాహన కల్పించాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి సదుపాయాలు కల్పించాలన్నారు. గురువారం సాయంత్రం నుంచి రాత్రి వరకు కురిసిన భారీ వర్షానికి అత్యధికంగా శేరిలింగంపల్లి, గచ్చిబౌలి, గండిపేట ప్రాంతాల్లో అత్యధిక వర్షపాతం నమోదైనట్టు చెప్పారు. ఏ విధమైన ఆస్తి, ప్రాణనష్టం

మిగతా 8వ పేజీలో...

'గురునానక్'లో

భద్రతా బలగాల ప్రదర్శన



హెలీకాప్టర్ ద్వారా ప్రదర్శననిస్తున్న జవాన్లు

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నంలోని గురునానక్ విద్యా సంస్థల్లో శుక్రవారం స్పెషల్ కాంపోజిట్ గ్రూప్ (ఎస్‌సీజీ)- నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ (ఎన్ఎస్‌జీ), భారత వాయుసేనలు సంయుక్తంగా హై-ఇంటెన్సిటీ రూఫ్ టాప్ స్లిదరింగ్ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించాయి. ఉగ్రవాద వ్యతిరేక చర్యలు, పట్టణాల్లో యుద్ధ పరిస్థితులు ఏర్పడినప్పుడు అత్యవసరంగా అవసరమయ్యే వేగవంతమైన ప్రవేశం, బయటకు తరలింపు చర్యలపై హెలీకాప్టర్ల సహాయంతో జాతీయ భద్రతా బలగాలు ప్రదర్శననిచ్చాయి. అపాయంలో ఉన్న ప్రజలను సమయానుకూలంగా ఉగ్రవాదుల నుంచి కాపాడడమేగాక ఉగ్రవాదులను మట్టుపెట్టడం ఎలాగనేది ఈ ప్రదర్శన ద్వారా జవాన్లు వివరించారు. ఈ సందర్భంగా గురునానక్ యూనివర్సిటీ చాన్స్‌లర్, విద్యా సంస్థల వైస్ చైర్మన్ జీఎస్ కోహ్లీ, వైస్ చాన్స్‌లర్ డా.హెచ్‌ఎస్.సైనీ మాట్లాడుతూ ఇక్కడ నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థులకు మంచి స్ఫూర్తినిచ్చిందన్నారు. దేశ రక్షణలో మన బలగాలు రేయింబవళ్లు ఎంతో శ్రమిస్తున్నాయని వీరికి ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు.






చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం

» ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): పేదల ఆకాంక్షలకనుగుణంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సామాజిక న్యాయం, పేదల ఆర్థికాభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం ఆమనగల్లు, కడ్తాల మండలాల్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పలు అభివృద్ధి పనులను పరిశీలించి నాణ్యతగా చేపట్టాలని సూచించారు. వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, లక్ష్మయ్య, శ్రీనివాస్‌రెడ్డి, భీష్మాచారి, జగన్, సురేందర్‌రెడ్డి, గుర్రం కేశవులు, భట్టు కిషన్ రెడ్డి, సూదిని కొండల్ రెడ్డి, బొజ్జ సాయిరెడ్డి, తదితరులు ఉన్నారు.

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల







సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC యాదగిరి 70 - సంతోష్‌నగర్	SVC శివశక్తి 70 ఎ/సి - కాప్రా
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
PVR ఎస్ఎమ్ఆర్ మాల్ - మియాపూర్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఆట్రియమ్ - గచ్చిబౌలి	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి	స్కైమాల్ - సనత్‌నగర్
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	టివోలి - సికింద్రాబాద్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ	ART సినిమాస్ - ఎల్.బి.నగర్
NOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
Cinépolis మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
Cinépolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	UK సినీప్లెక్స్ - నాచారం
Cinépolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	జె.పి.సినిమాస్ - చందానగర్
Cinépolis టి.ఎన్.ఆర్ - కొంపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్	ఆరాధన 70 ఎ/సి - తార్నాక
వెంకటరమణ పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ	నర్తకి 70 ఎ/సి - అల్వాల్
తారకరామ 70 ఎ/సి-కాచిగూడ	రాఘవేంద్ర 70 ఎ/సి - బిబినగర్
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి	వైజయంతి 70 ఎ/సి - నాచారం
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట	BR హైటెక్ - మాదాపూర్
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్	విజేత 70 ఎ/సి - బోరబండ
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
సుష్మ70 ఎ/సి - వనస్థలిపురం	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
రంగ70ఎంఎం - జీడిమెట్ల	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
సంతోష్70 - ఇబ్రహీంపట్నం	వెంకటేశ్వర 70 - గుమ్మడిదల
సెన్సేషన్ సస్‌షైన్ - ఖైరతాబాద్	శ్రీకృష్ణ 70 ఎ/సి - అలియాబాద్
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం	వెంకటసాయి 70 ఎంఎం - కీసర
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్	ముకుంద్ 70 - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 ఎంఎం- ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC సంగీత 70 ఎ/సి - ఆర్.సి.పురం	SVC ఈశ్వర్ 70 ఎ/సి - అత్తాపూర్
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
PVR ఎస్ఎమ్ఆర్ మాల్ - మియాపూర్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఆట్రియమ్ - గచ్చిబౌలి	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి	స్కైమాల్ - సనత్‌నగర్
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	టివోలి - సికింద్రాబాద్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ	ART సినిమాస్ - ఎల్.బి.నగర్
NOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
Cinépolis మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
Cinépolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	UK సినీప్లెక్స్ - నాచారం
Cinépolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	జె.పి.సినిమాస్ - చందానగర్
Cinépolis టి.ఎన్.ఆర్ - కొంపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్	భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ	సెన్సేషన్ సస్‌షైన్ - ఖైరతాబాద్
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఆబిడ్స్	గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ
తారకరామ 70 ఎ/సి-కాచిగూడ	శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి	రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్
అర్జున్ 70 ఎంఎం - కూకట్‌పల్లి	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట	శ్రీలక్ష్మి క.మం 70 - అల్వాల్
అంజలి ఎ/సి - సికింద్రాబాద్	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	ముకుంద్ 70 - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల

హిందీ వెర్షన్



సాయిరాజా 70 - ముషీరాబాద్

SVC **యాదగిరి** 70 ఎంఎం - సంతోష్‌నగర్

ముక్త 35 ఎంఎం - ఆబిడ్స్ | **మెట్రో** 70 ఎంఎం - బహదూర్‌పూర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	NOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి	NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మంజీరామాల్ - కూకట్‌పల్లి	సినీటౌన్ - మియాపూర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	మంత్రామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR గలేరియా - పంజాగుట్ట	టి.ఎన్.ఆర్ - కొంపల్లి	స్కైమాల్ - సనత్‌నగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	ART సినిమాస్ - ఎల్.బి.నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీ ప్లానెట్ - కొంపల్లి	షా షహెన్‌షా - చింతల్
PVR ఎస్ఎమ్ఆర్ మాల్ - మియాపూర్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR ప్రెస్టన్ మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	UK సినీప్లెక్స్ - నాచారం
PVR ఆట్రియమ్ - గచ్చిబౌలి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	మరియు మీ అభిమాన థియేటర్లలో
NOX ఎం.పి మాల్ - కాచిగూడ		
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ		

SUPER HIT నేడే చూడండి



సప్తగిరి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15,6.15,9.15

విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.30,10.30	టివోలి - సికింద్రాబాద్ 1.40,10.40	లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,6.30
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.20,8.05	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.30pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.40pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.15,4.15	నెక్లెస్ సత్వ - కవాడిగూడ 4.30pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.15,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 7.45pm	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.00pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.20pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.35,10.40	మంజీరామాల్ - కూకట్‌పల్లి 7.30pm	సినిమాస్ - బాలానగర్ 5.20pm
ఆర్.కె. - బంజారాహిల్స్ 4.40pm	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.50,7.00	సినిమాస్ - చందానగర్ 5.20pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.40pm	మంత్రామాల్ - అత్తాపూర్ 7.30pm	సినీటౌన్ - మియాపూర్ 4.30pm
గలేరియా - పంజాగుట్ట 1.35,10.20	సుధా - శాలిబండ 5.25pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.30pm
ఐకాన్ - హైటెక్‌సిటీ 7.45pm	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,3.55	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.30pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 1.45pm	టిఎన్ఆర్ మాల్ - కొంపల్లి 12.00,11.10	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.00,5.00
పివిఆర్ - ముసారాంబాగ్ 1.20,7.15	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.25,4.25	స్కైమాల్ - సనత్‌నగర్ 11.00,7.00
ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి 4.45pm	సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.15,7.30	ART సినిమాస్ - ఎల్.బి.నగర్ 1.25,7.15
ఆట్రియమ్ - గచ్చిబౌలి 11.00pm	సినీప్లానెట్ - కొంపల్లి 10.45,7.30	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.00,7.15
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి 8.00pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50,7.35	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.35,7.30
జి.వి.కె మాల్ - బంజారాహిల్స్ 4.40pm	ఏషియన్ రాధిక - కాప్రా 7.30pm	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఎం.పి మాల్ - కాచిగూడ 4.15pm		




సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.15,6.15,9.15 | శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.30,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.30,2.20,5.10,8.05,10.55	ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి 10.45,1.45,7.50,11.05	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.25,1.20,4.15,7.10,10.25	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10,1.20,7.40,10.50
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 10.25,1.10,4.15,7.10,7.30,10.25	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.15,4.30,7.45,10.50	ఏషియన్ ఎఆర్‌బి - వనస్థలిపురం 10.35,1.30,4.35,7.20,10.25	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,7.15,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.15,4.30,7.40,10.55	ఎం.పి మాల్ - కాచిగూడ 12.55,4.10,7.25,10.40	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.35,1.30,4.35,7.20,10.25	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.00,1.05,4.10,7.15,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.10,1.25,4.30,7.25,10.40	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.35,1.30,4.35,7.20,10.25	స్కైమాల్ - సనత్‌నగర్ 2.00,7.30,10.00
ఆర్.కె. - బంజారాహిల్స్ 1.40,7.40,11.00	నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.00,12.55,4.10,7.25,10.20	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.35,1.30,4.35,7.20,10.25	టివోలి - సికింద్రాబాద్ 1.50,7.40,10.30
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.15,2.20,5.20,7.55,11.10	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.15,4.30,7.45,10.50	ఏషియన్ రాధిక - కాప్రా 10.30,1.20,4.15,7.25,10.30	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.40 pm
గలేరియా - పంజాగుట్ట 10.20,1.00,5.05,7.25,10.40	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.40,1.15,4.35,7.55,11.15	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30,1.20,4.15,7.25,10.30	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ఐకాన్ - హైటెక్‌సిటీ 1.20,4.45,7.35,10.50	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,4.20,10.30	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.35,1.30,4.35,7.20,10.25	షా షహెన్‌షా - చింతల్ 11.00,2.00,6.00,9.00
ఎస్ఎమ్ఆర్ మాల్ - మియాపూర్ 11.10,2.00,7.45,11.00	మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,4.25,7.45,11.05	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00,1.45,7.20,10.40	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.00,2.00,6.00,9.00
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 2.20,5.25,7.55,11.10	సుధా - శాలిబండ 10.30 am, 10.50 pm	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 11.20,4.10,7.20,10.40	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.00,1.15,4.30,7.45,11.00
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.00,2.00,4.35,7.50,11.05	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.15,4.30,7.45,11.00	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 11.00,1.45,7.20,10.40	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.35,1.30,4.35,7.20,10.25
ప్రెస్టన్ మాల్ - గచ్చిబౌలి 10.10,1.40,7.45,11.00	టి.ఎన్.ఆర్ - కొంపల్లి 10.00,1.15,4.30,7.45,11.00	సినీటౌన్ - మియాపూర్ 10.10,1.20,7.40,10.50	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.30,1.40,4.50,8.00,11.10
ఆట్రియమ్ - గచ్చిబౌలి 10.00,1.15,4.30,7.45,11.00			యుకె సినీప్లెక్స్ - నాచారం 10.00,1.00,4.00,7.15,10.30
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	వెంకటరమణ పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ 11.15,2.30,6.15,9.30	సుష్మ70 ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.30	జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00	ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00	భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	ఏషియన్ ముక్త సెన్సేషన్ - ఖైరతాబాద్ 11.30,2.30,6.30,9.45

సూపర్‌స్టార్ మహేష్‌బాబు పుట్టినరోజు సందర్భంగా నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 7.30,11.15,2.30,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

సంధ్య 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 7.30 am	సుదర్శన్ 35 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 8.00 am
దేవి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 8.00 am	భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 7.45 am

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 7.30,11.15,2.30,6.15,9.30	తారకరామ 70 - కాచిగూడ 7.45am	రంగ70ఎంఎం - జీడిమెట్ల 8.00,11.00,2.00,6.00,9.15
	అర్జున్ 70 - కూకట్‌పల్లి 8.00am	
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 7.45,11.30,2.45,6.30,9.45	అంజలి 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15	శ్రీరమణ 70 ఎ/సి - అంబర్‌పేట 11.15,2.15,6.15,9.15
సుష్మ70 ఎ/సి - వనస్థలిపురం 7.30 am	వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 7.45am	మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట 8.00 am
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 7.45 am	తాళ్ళూరి 70 ఎ/సి - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15	సెన్సేషన్ కాంప్లెక్స్ - ఖైరతాబాద్ 8.00 am
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 7.45 am		ఈశ్వర్ 70 - అత్తాపూర్ 8.00 am
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 8.00 am	BR హైటెక్ - మాదాపూర్ 7.45 am	సంగీత 70 - ఆర్.సి.పురం 8.00 am
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 7.45 am	విజేత 70 ఎ/సి - బోరబండ 8.00 am	యాదగిరి 70 - సంతోష్‌నగర్ 8.00 am
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 7.30 am	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 8.00 am	నర్తకి 70ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.00,2.30,6.15,9.30
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ 7.45 am	ముకుంద్ 70 - మేడ్చల్ 7.45 am	
వైజయంతి 70 ఎ/సి - నాచారం 8.00 am	కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 8.00 am	ఆరాధన 70 ఎ/సి - తార్నాక 8.00 am
సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ 7.45 am	విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 8.00 am	
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 8.00 am	ఇంద్రనాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 7.30 am	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 8.00 am

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,11.25,8.00	ప్రెస్టన్ మాల్ - గచ్చిబౌలి 11.00am,01.25pm	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,4.35,9.35	మిరాజ్ - బాలానగర్ 10.20am,11.00pm
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 10.00,10.15,4.05,7.20,10.35	ఆట్రియమ్ - గచ్చిబౌలి 10.25am,7.15pm	సుధ - శాలిబండ 10.30,4.55,11.20	మిరాజ్ - చందానగర్ 10.20am,11.00pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.00,10.50	ఎంపి మాల్ - కాచిగూడ 10.50am	టి.ఎన్.ఆర్ - కొంపల్లి 10.00,4.20,7.45,11.10	సినీటౌన్ - మియాపూర్ 4.10pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.40,4.40,10.50	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.00am,10.30pm	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.05,1.15,7.20	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.10pm
ఆర్.కె. - బంజారాహిల్స్ 4.00pm	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,7.00,10.40	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.10,4.25,7.40	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 8.00am
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00am,11.00pm	నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.15,7.00,10.40	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.30,4.30	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 11.00,5.00
గలేరియా - పంజాగుట్ట 10.40,10.50	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.10,7.00,10.40	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.10,4.30,7.35	స్కైమాల్ - సనత్‌నగర్ 8.00,11.15
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.20,7.20	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.30,10.45	రాధిక - కాప్రా 10.15am	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,7.15
పివిఆర్ - ఎర్రమంజిల్ 10.40,11.00	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,7.00,10.15	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30,1.45	ART సినిమాస్ - ఎల్.బి.నగర్ 10.15,10.30,1.35,4.30,7.20
పివిఆర్ - ముసారాంబాగ్ 10.00,10.55	మంత్రామాల్ - అత్తాపూర్ 10.15,10.30	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.20am,11.00pm	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 7.45am
ఎస్ఎమ్ఆర్ మాల్ - మియాపూర్ 10.20am,11.00pm			షా షహెన్‌షా - చింతల్ 7.45am
			లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 7.30,7.40
			జె.పి.సినిమాస్ - చందానగర్ 10.00,4.00,7.20
			అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.00,1.15,4.35

GLOBAL CINEMAS RELEASE

SUPER HIT నేడే చూడండి



జ్యోతి 70 ఎంఎం - ఆర్.సి.పురం 11.00am

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.05am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.25pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00am	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.45am
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.15am	సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
PVR ఎస్.ఎమ్.ఆర్ - మియాపూర్ 5.15pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.00pm
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 5.20pm	సినిమాస్ - బాలానగర్ 1.50pm
NOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 1.35pm	సినిమాస్ - చందానగర్ 5.00pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 4.30pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 7.30pm
శ్రీనివాస - కరీంనగర్ 1.15pm	ఉషా ప్రసాద్ - నిజామాబాద్ 11.11am

SRI LAKSHMI PICTURES 9885291789

విజయవంతమైన 3వ వారం



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్	శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్	ఆరాధన 70 ఎ/సి - తార్నాక	విమల్ 70 ఎ/సి - బాలానగర్
తారకరామ 70 ఎ/సి-కాచిగూడ	ఈశ్వర్ 70 - అత్తాపూర్	వైజయంతి 70 ఎ/సి - నాచారం	శ్రీలక్ష్మి క.మం 70 - అల్వాల్
అర్జున్ 70 ఎంఎం - కూకట్‌పల్లి	శివశక్తి 70 ఎంఎం - కాప్రా	సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం	లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్	శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్	శ్రీకృష్ణ 70 ఎ/సి - అలియాబాద్
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి	BR హైటెక్ - మాదాపూర్	జగదాంబ 70ఎంఎం - ఘట్‌కేసర్
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం	సాయిరంగ 70 - మియాపూర్	విజేత 70 ఎ/సి - బోరబండ	రాఘవేంద్ర 70 ఎ/సి - బిబినగర్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ	రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్	యాదగిరి 70 ఎ/సి - సంతోష్‌నగర్	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
సంగీత 70 - ఆర్.సి.పురం		సూపర్ 70 ఎ/సి - బాలాపూర్	వెంకటేశ్వర - గుమ్మడిదల
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	గలేరియా - పంజాగుట్ట	టి.ఎన్.ఆర్ - కొంపల్లి	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	స్కైమాల్ - సనత్‌నగర్
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి	పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	టివోలి - సికింద్రాబాద్
ART సినిమాస్ - ఎల్.బి.నగర్	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మిరాజ్ సినిమాస్ - చందానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్ఎమ్ఆర్ మాల్ - మియాపూర్	సినీటౌన్ - మియాపూర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ఎం.పి మాల్ - కాచిగూడ	ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
జిఎస్ఎమ్ - మదీనగూడ	ఆట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	షా షహెన్‌షా - చింతల్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	మూవీమ్యాక్స్ - మౌలాలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఏషియన్ రాధిక - కాప్రా	UK సినీప్లెక్స్ - నాచారం
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంత్రామాల్ - అత్తాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
ఆర్.కె. - బంజారాహిల్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సుధా - శాలిబండ	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	సెన్సేషన్ - ఖైరతాబాద్

హిందీ వర్షన్	సాయిరాజా 70 - ముషీరాబాద్	మంత్రామాల్ - అత్తాపూర్	టివోలి - సికింద్రాబాద్
రామకృష్ణ 70 ఎంఎం - ఆబిడ్స్	నెక్లెస్ సత్వ - కవాడిగూడ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మూవీమ్యాక్స్ - మౌలాలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	టి.ఎస్.ఆర్ - కొంపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఎం.పి మాల్ - కాచిగూడ	సుధా - శాలిబండ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	సెన్సేషన్ - ఖైరతాబాద్
			వెంకటరమణ పద్మావతి - కాచిగూడ

GEETHA FILM DISTRIBUTERS


జెండావిష్కరణలో యూటీఎఫ్ నాయకులు

టీచర్ల ప్రమోషన్లలో పారదర్శకత పాటించాలి

వికారాబాద్, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల ప్రమోషన్లలో అధికారులు పారదర్శకత పాటించాలని, అవకతవకలకు తావివ్వకుండా అర్హులకే ప్రమోషన్ కల్పించాలని టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి సుదర్శన్ అన్నారు. వికారాబాద్‌లో ఫెడరేషన్ 15వ ఆవిర్భావం సందర్భంగా జెండావిష్కరించారు. హెచ్‌ఎంలు, స్కూల్ అసిస్టెంట్ల ఖాళీల్లో ఎస్సీ, ఎస్టీలపోస్టులను జనరల్‌గా మారుస్తూ ఆ వర్గ టీచర్లకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు దేవయ్య, జాంప్లా, శివప్ప, బాలకృష్ణ, బాబు, శ్రీనివాస్, వీరయ్య, సంతోష్‌కుమార్, నరేందర్, వెంకటయ్య, విష్ణు వర్ధన్, వెంకటయ్య, భాస్కర్, శ్రీనివాస్, రెడ్యా పాల్గొన్నారు.


ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, కాలె

ఢిల్లీలో సీఎంతో ఎమ్మెల్యేలు

తాండూరు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి కలిశారు. శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే కలిసి తాండూరు విషయాలపై చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పరిగి, చేవెళ్ల ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మురళీగౌడ్ ఉన్నారు.


కర్మాగారం వద్ద నిరసన తెలుపుతున్న కాంట్రాక్ట్ కార్మికులు

కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

తాండూరు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): కరన్‌కోట్‌లోని ప్రభుత్వ రంగ సీసీఐ ఫ్యాక్టరీలో విధుల నుంచి తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని మాజీ ఎంపీటీసీ రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం కర్మాగారం గేటు వద్ద ఏఐటీయూసీ నాయకులు దస్తప్ప, తాహెర్ పాషా, కార్మికులతో నిరసన చేశారు. ప్యాకింగ్ ప్లాంట్ కాంట్రాక్టర్ కమల్‌పాండే కార్మికులను పట్టించుకోలవడం లేదన్నారు. ఆయన వెంటనే 97మందిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీసీఐ కర్మాగారంలో మ్యాన్‌పవర్‌ను తగ్గించేందుకు యత్నిస్తున్నారని అన్నారు. కొందరిని డ్యూటీలోకి తీసుకుని, కొందరిని పీఎఫ్ పేరిట ఇబ్బందులకు గురిచేయడం సరి కాదన్నారు. యాజమాన్యం న్యాయం చేయకుంటే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

అశ్లీల వీడియోలు షేర్ చేస్తే పోక్సో కేసు

మోమిన్‌పేట్, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): అశ్లీల వీడియోలు, ఫొటోలు డౌన్‌లోడ్ చేసినా, ఇతరులకు షేర్ చేసినా అలాంటి వారిపై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని సీఐ వెంకట్ అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. కొన్ని రోజులుగా కొందరు ఆన్‌లైన్, సోషల్ మీడియాల్లో మైనర్ల అశ్లీల వీడియోలను డౌన్లోడ్, షేర్ చేస్తున్నారన్నారు. ఇది పెద్ద నేరం అన్నారు. అలాంటి వారిపై పోక్సో యాక్ట్ కింద కఠిన చర్యలు తప్పవన్నారు. మోమిన్‌పేట్, మర్పల్లి, నవాబుపేట పోలీస్‌స్టేషన్లలో ఇప్పటికే కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

మూడుచింతలపల్లి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సదస్సుల్లో భూముల సమస్యలపై వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మూడుచింతలపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఆన్‌లైన్లో, మాన్యువల్‌గా దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీటీ సునిల్, ఆర్ఐ అన్వేశ్, సిబ్బంది పాల్గొన్నారు.


ఆగ్రోస్ కేంద్రం వద్ద గుమిగూడిన రైతులు

యూరియా కోసం రైతుల పాట్లు

మర్పల్లి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి):కురుస్తున్న వర్షాలతో పంటలకు వేసేందుకు యూరియా దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవాంరం తెల్లవారుజామునే మర్పల్లిలోని ఆగ్రోస్ కేంద్రం వద్ద బారులుతీరారు. ఒక్కో రైతుకు రెండు బస్తాల చొప్పున యూరియా ఇస్తామని కేంద్ర నిర్వాహకుడు చెప్పడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. సాయంత్రం వరకు పడిగాపులు కాసినా సగం మందికే యూరియా లభించింది. దుకాణదారు కొందరికి ఎక్కువ బస్తాలిచ్చాడని రైతులు ఆరోపించారు. అధికారులు స్పందించి కావాల్సిన రైతులందరికీ యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

వైభవంగా ఉర్సే షరీఫ్ ఉత్సవాలు

తాండూరు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): తాండూరులో ముర్షద్ దర్గా ఉర్సే షరీఫ్ ఉత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం దీపోత్సవం, ఖావ్వాలి, గురువారం రాత్రి సందల్ వేడుకలను నిర్వహించారు. 79వ ఉర్సే షరీఫ్ ఉత్సవాలకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశామని, ఈ నెల 9 వరకు ఉత్సవాలు జరుగుతాయని ముతావలి అల్హాజ్ అబ్దుల్‌గని పాషా తెలిపారు. శుక్రవారం రాత్రి దీపోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు వచ్చి ప్రార్థనలు చేస్తున్నారు.

సత్తిరెడ్డి మృతిపట్ల ఎమ్మెల్యే సంతాపం

చేవెళ్ల, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): చేవెళ్ల పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ నాయకుడు బండారు సత్తిరెడ్డి (60) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. శుక్రవారం తెల్లవారు జామునా ఆయన ఇంట్లోనే తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యాదయ్య పట్టణ కేంద్రంలోని న్యూ జర్నలిస్టు కాలనీలోని ఆయన నివాసానికి చేరుకుని మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులర్పించారు. అనంతరం సత్తిరెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. టీయూడబ్ల్యుజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ కార్యదర్శి రెడ్డిమోని యాదయ్యలతో పాటు వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు నివాళులర్పించారు.

సోదరసోదరీమణుల ఆప్యాయతకు ప్రతీక 'రాఖీ'

వికారాబాద్, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ అని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ మంజులరమేష్, స్పీకర్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. స్పీకర్ మాట్లాడుతూ.. తన సోదరులు గొప్పగా ఉండాలని, తనకు అండగా నిలవాలని ఆకాంక్షిస్తూ సోదరి కట్టే రక్షే ఈ రాఖీ అని అన్నారు. కష్టాలు, ఆపదల్లో సోదరులు తమకు రక్షణగా ఉండాలని అక్కాచెల్లెళ్లు రాఖీ కడతారన్నారు. ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యం ఇస్తోందని, బస్సుల్లో ఉచితంగా ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తోందని ఉచిత కరెంట్, 500కే గ్యాస్ సిలిండర్ ఇస్తోందన్నారు. ఆప్యాయత, అనురాగాలతో పండుగను జరుపుకోవాలని స్పీకర్ శుభాకాంక్షలు తెలిపారు.


స్పీకర్‌కు రాఖీ కడుతున్న మాజీ చైర్‌పర్సన్ మంజుల

మమతానురాగాలకు...

అన్నచెల్లెళ్ల అనుబంధానికి రాఖీ ప్రతీక అని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్పీకర్‌కు వికారాబాద్ బ్రహ్మకుమారి మధు అక్కయ్య, బ్రహ్మకుమారిలు రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాండూరు మీదుగా మైసూర్‌కు రైలు

తాండూరు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): తాండూరు మీదుగా మైసూర్‌కు మరో ప్రత్యేక రైలు శుక్రవారం రాత్రి ప్రారంభమైంది. తాండూరు నుంచి కర్ణాటకను కలుపుతూ దక్షణ మధ్య రైల్వే శాఖ రైలును ప్రారంభించింది. రెండు రాష్ట్రాల ప్రజలకు ఉపయోగపడే ఈ రైలును దసరా ఉత్సవాలను పురస్కరించుకొని ప్రారంభించారు. సికింద్రబాద్ - మైసూర్ ప్రత్యేక రైలుగా(నం.07033) పిలువబడే ఈ ట్రైను తాండూరు, వికారాబాద్, సేడం, యాద్గిర్, కృష్ణ, రాయచూరు, మంత్రాలయంరోడ్డు, ఆదోని, గుంతకల్, అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక, బెంగుళూర్ కంటోన్మెంట్, కేఎస్ఆర్ బెంగుళూరు, కేంగేరీ, మండ్య రైల్వే స్టేషన్లలో ఆగుతూ మైసూరుకు చేరుతుంది. ఈ నెల 29వ తేదీ వరకు ప్రతి శుక్ర, సోమవారాల్లో రాత్రి 10.10 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి తాండూరుకి అర్ధరాత్రి 12 గంటలకు చేరుకుంటుంది. మరుసటి రోజు మధ్యాహ్నం 4 గంటలకు మైసూరుకు చేరుకుంటుంది. మైసూరు రైల్వే స్టేషన్ నుంచి(నం.070347) ఈ ట్రైను ఈ నెల 9(శనివారం) ప్రారంభమవుతుంది. ఈ నెల 30 వరకు కొనసాగుతుంది. ప్రతి శని, మంగళవారాల్లో మైసూరు నుంచి సాయంత్రం 5గంటల 20 నిమిషాలకు బయలుదేరి తాండూరు స్టేషన్‌కు చేరుకుంటుంది. మరుసటి రోజు 11 గంటలకు సికింద్రాబాద్‌కు చేరుకుంటుందని రైల్వే శాఖ అధికారులు తెలిపారు. బెంగుళూరు, మైసూర్ వెళ్లేందుకు తాండూరు, వికారాబాద్ ప్రజలకు ఈ రైలు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

రక్షా బంధన్.. సోదర జగతికి అందం

షాద్‌నగర్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): రాఖీ పౌర్ణమి వచ్చిందంటే చాలు అక్కాతమ్ముడు.. అన్నా చెల్లెళ్ల హడావిడి వేరుగా ఉంటుంది. ఎక్కడ ఉన్నా సోదరులకు రాఖీ కట్టేందుకు అక్కా చెల్లెళ్లు పరుగున వచ్చేస్తారు. కేవలం రక్తం పంచుకుపుట్టిన సోదరుల మధ్య మాత్రమే కాదు.. సోదర భావం ఉన్న ప్రతీఒక్కరి మధ్య కులమతాలకతీతంగా ఈ రక్షాబంధన్ కలుపుతుంది. పురాణ ఇతిహాసాల్లో సంతోషిమాత కథ, చారిత్రక ఘట్టాలలో ఛత్రపతి శివాజి కథ.. ఇలా ఎన్నో కథలు రాఖీ పౌర్ణమి గొప్పతనాన్ని చాటుతాయి.

మతాలకతీతంగా..



షాద్‌నగర్ పట్టణానికి చెందిన ఆదిత్య, హైదరాబాద్‌కు చెందిన ఎండీ సనాసుహానలది మతాలను దాటిన సోదర బంధం. చిన్నతనంలో ఒకేచోట ఉండి అక్కాతమ్ముళ్లలా పెరిగిన ఈ ఇద్దరు నేటికి తన సోదర బంధాన్ని కొనసాగిస్తున్నారు. చిన్నప్పటినుంచి తమ్ముడిగా భావించే ఆదిత్యకు రాఖీ కట్టే సనా ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో స్థిరపడింది. కాని ప్రతీ సంవత్సరం రాఖీ పౌర్ణమి రోజు మాత్రం షాద్‌నగర్‌కు వచ్చి ఆదిత్యకు రాఖీ కడుతుంది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అయిన ఆదిత్య కూడా సనాకు కానుకలు ఇచ్చి గౌరవిస్తుంటాడు.

అందరూ సోదర సమానమే..

తనకు అన్నా తమ్ముళ్లు ఎవరూ లేరు. అలా అని నేను ఎప్పుడూ బాధపడలేదు. తన గ్రామంలో ఉన్నవారందరూ తనకు సోదర సమానులే.. ప్రతి సంవత్సరం రాఖీ పండుగ రోజున ఎంతోమంది సోదరులు తన వద్దకు వచ్చి రాఖీ కట్టించుకుంటారు. తాను కూడా తన బంధువుల ఇంటికి వెళ్లి తన సోదర వరుస అయిన వారందరికీ రాఖీ కడుతాను. రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి ప్రజాప్రతినిధులందరికీ రాఖీ కడుతుంటాను. రాఖీ పండుగ ఎంతో మంది అన్నాతమ్ముళ్లను పరిచయం చేస్తుంది.



- మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి


ఆవు పేడతో చేసిన రాఖీలు

ఆవుపేడ రాఖీలు.. స్థానికుల నుంచి ఆదరణ

తాండూరు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): అన్నాచెల్లెల్లు, అక్కాతమ్ముళ్ల అనుబంధానికి, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ రానురాను పాశ్చాత్య పోకడలు సంతరించుకుంటోంది. రసాయనాలతో చేసిన రాఖీలు కాకుండా పర్యావరణ హిత రాఖీల తయారీకి 'దీర్ఘాయుష్మ' అనే సంస్థ సహజసిద్ధ రాఖీలకు ప్రాధాన్యం ఇస్తోంది. తాండూరు మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కొ్టిక విజయలక్ష్మి పరిగి ప్రాంతానికి చెందిన శివరామ్‌కృష్ణచారి సహకారంతో ఆవు పేడ, గో మూత్రంతో చేసిన రాఖీలను అందుబాటులో తెచ్చారు. ఆవు పేడ రాఖీలకు ఆదరణ లభిస్తోంది.

చిలుకవాగు డ్రెయిన్ రూట్ చేంజ్

» రైతులు, ప్లాట్ల యజమానుల అభ్యంతరం

తాండూరు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): రూ.16కోట్లతో చేపడుతున్న చిలుక వాగు ప్రక్షాళన పనులు రోజుకోమలుపు తిరుగుతున్నాయి. శుక్రవారం చిలుక వాగు డ్రెయిన్ రూట్‌లో అధికారులు మార్పు చేశారు. దీంతో కొత్తసమస్య రూపం దాల్చింది. ఇళ్ల ప్లాట్లు, పొలాల నుంచి డ్రెయిన్ నిర్మాణానికి పూనుకోవడంతో రైతులు, ప్లాట్ల యజమానులు అడ్డుకున్నారు. కాంట్రాక్టర్ సాయిపూర్ ప్రాంత శివారు నుంచి హైదరాబాద్ రోడ్డులో పనులుచేస్తుండగా ఇంతకు ముందు రూపొందించిన రూట్‌ను ఎలా మారుస్తారని కమిషనర్‌తో వాదించారు. ఎవరికీ ఇబ్బందులు కలగకుండా నిర్మిస్తామని అధికారి సముదాయించారు. రూట్ మార్చి నిర్మిస్తున్న రోడ్డు 13ఫీట్లే ఉందని, 10ఫీట్లకుపైగా డ్రెయిన్‌ను నిర్మిస్తే రోడ్డు కుచించుకుపోయి రాకపోకలకు ఇబ్బందవుతుందని రైతులన్నారు.ఆర్పీవోఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి చేరుకొనిపనులను పరిశీలించారు. స్థానికులతో మాట్లాడారు. ఎవరికీ ఇబ్బందుల్లేకుండా పనులు చేయిస్తామని హామీ ఇచ్చారు. వారితో ఏఈ ఖాజా హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు బంటు వేణుగోపాల్, విష్ణు, వికాస్‌జోషి, పోలీసులు ఉన్నారు.


మాట్లాడుతున్న కమిషనర్ విక్రంసింహారెడ్డి


సరుకులు పంపిణీ చేసిన జగదీశ్వర్‌రెడ్డి

పేదలకు సరుకుల పంపిణీ

కొడంగల్, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం మున్సిపల్ మాజీచైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి పేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. కొడంగల్‌లోని మహదేవ శివాలయం ఆవరణలో సరుకులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. తమ నాయకుడు తిరుపతిరెడ్డి ఇలాంటి జన్మదినాలను మరెన్నో జరుపుకుంటూ ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని పూజలు నిర్వహించినట్లు తెలిపారు.

రోగాల నివారణపై అవగాహన కల్పించాలి

తాండూరు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): వర్షాకాలం దృష్ట్యా రోగాలు రాకుండా ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని తాండూరు మెడికల్ ఆఫీసర్ గిరిధర్ చెప్పారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ విక్రంసింహారెడ్డితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో అపరిశుభ్రత లేకుండా చూడాలని జవాన్లకు సూచించారు. వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మెడికల్ ఆఫీసర్ గిరిధర్

స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలి

శంకర్‌పల్లి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తాచాటాలని బీజేపీ మండలాధ్యక్షురాలు లీలావతి భయానంద్ దీమా అన్నారు. బీజేపీ పట్టణాధ్యక్షుడు దయాకర్‌రెడ్డి అధ్యక్షతన శంకర్‌పల్లి పట్టణంలో శుక్రవారం మండల, పట్టణ నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. మండల ఉపాధ్యక్షులుగా రఘుపతి రెడ్డి, యాదయ్య, సత్యనారాయణరెడ్డి, లావణ్య, ప్రధాన కార్యదర్శులుగా నర్సింలు, ప్రతాప్‌రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులుగా రామ్‌మోహన్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీదేవి, ప్రవీణ్ దేవ, ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్, ప్రవీణ్ యాదవ్, కార్యదర్శిగా పండిత్‌రావు, కోశాధికారిగా విశ్వనాథంలు ఎంపికయ్యారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాములుగౌడ్, ప్రభాకర్‌రెడ్డి, వాసుదేవ్ తదితరులున్నారు.

ఘనంగా శివరామాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం


ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, తదితరులు

నందిగామ, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): అంతిరెడ్డిగూడ గ్రామపంచాయతీ పరిధి పృథ్వీ కాలనీలోని శివరామాంజనేయ ఆలయం మొదటి వార్షిక వారోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గణపతిపూజ, హోమం, నవగ్రహ, అంజనేయస్వామికి పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మాజీ జడ్పీ వైస్‌చైర్మన్ ఈట గణేష్, ఏఎంసీ మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, విక్రమ్‌శర్మ, తుమ్మల నర్సింలు, జగన్ ఇతర నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

సంప్రదాయాలను మరవొద్దు

తాండూరు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): సనాతన సంప్రదాయాలను ప్రతీ ఒక్కరు పాటించాలని, వాటిని మరవొద్దని ప్రభుత్వ చీఫ్‌విప్ డాక్టర్ పి.మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పరిమళరవీందర్ ఇంట్లో నిర్వహించిన వరలక్ష్మీ పూజలో ఆయన పాల్గొన్నారు. మహిళలు ఎంతో ఇష్టంగా చేసుకునే పండుగ వరలక్ష్మీ వ్రతం అని అన్నారు. కాలం ఎంత మారినా, మనం ఎంత ఆధునిక టెక్నాలజీకి అలవాటు పడినా ధార్మిక కార్యక్రమాలను తప్పక ఆచరించాలని కోరారు. ఆయనతో కాంగ్రెస్ పీసీసీ నాయకుడు కె.పురుషోత్తం రావు, కేశవరావు, కె.నగేష్, ఎం.జనార్ధన్‌రెడ్డి, భగవాన్ ఉన్నారు.


వరలక్ష్మీ వ్రతంలో ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి

వధూవరులను ఆశీర్వదించిన మహేందర్‌రెడ్డి

యాలాల: నాగసముందర్‌కు చెందిన ఈడ్గి పద్మ, వెంకటయ్యగౌడ్ దంపతుల కుమార్తె వివాహం రెండు రోజుల క్రితం జరిగింది. శుక్రవారం చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి వెంకటయ్యగౌడ్ ఇంటికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, పర్వతరెడ్డి, భాస్కర్‌చారి, బషీర్, వెంకటయ్యగౌడ్, సాయినాథ్‌గౌడ్ ఉన్నారు.


రైతులకు సూచనలు ఇస్తున్న ఏడీఏ శోభారాణి

ఎరువుల అధిక వినియోగంతో భూసారం తగ్గుముఖం : ఏడీఏ

ఆమనగల్లు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): మోతాదుకు మించి ఎరువులు వినియోగించడం వల్ల పంట ఖర్చు పెరగడంతోపాటు భూసారం దెబ్బతింటుందని వ్యవసాయశాఖ ఏడీఏ శోభారాణి అన్నారు. ఆమనగల్లు వ్యవసాయ డివిజన్ పరిధిలోని ఆమనగల్లు, కడ్తాల, మాడ్గుల, తలకొండపల్లి మండలాల్లో శుక్రవారం ఏడీఏ పర్యటించారు. రైతులు సాగుచేసిన పత్తి, మొక్కజొన్న వరి కంది పంటలను పరిశీలించారు. రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చీడ పీడల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ఏవోలు కవిత, శ్రీనివాస్‌గౌడ్, రేణుకా చక్రవర్తి, అరుణకుమారి, ఏఈవోలు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దుచేసే వరకూ పోరాడుతాం

» పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి

ఆమనగల్లు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే వరకూ పీఆర్‌టీయూ పోరాటం కొనసాగిస్తుందని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సామల మహేందర్‌రెడ్డి అన్నారు. సెప్టెంబరు ఒకటిన పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆమనగల్లు పట్టణంలోని కేజీబీవీ, జిల్లా పరిషత్ బాలుర, బస్టాండ్ ఉన్నత పాఠశాలలను శుక్రవారం మహేందర్‌రెడ్డి సందర్శించారు. పీఆర్టీయూ-2025 సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆ యూనియన్ నాయకులతో కలిసి ప్రారంభించారు. జిల్లా గౌరవాధ్యక్షుడు రాఘవేందర్, మల్లేశ్వర్, పద్మ, ఎంఈవో పాండు, చందర్, సహవర్, నల్‌రాజ్, భాస్కర్‌రావు, ఎస్‌వో పద్మ, సీఆర్పీలు ఉన్నారు.

శంకర్‌పల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలి


ప్రముఖ సినీనటుడు సునీల్

శంకర్‌పల్లి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): శంకర్‌పల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ప్రముఖ సినీనటుడు, కమెడియన్ సునీల్ సోషల్ మీడియా ద్వారా పట్టణ ప్రజలకు శుక్రవారం పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 100 రోజుల పట్టణ ప్రణాళికలో భాగంగా చేపట్టిన పనులను ఆయన గుర్తుచేశారు. తెలంగాణ మున్సిపల్ శాఖ మార్పు-అభివృద్ధికి మలుపు అనే నినాదంతో ముందుకు వెళ్తూ.. 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం చేపట్టిందన్నారు. అవకాశం ఉన్నచోట విరివిగా మొక్కలు నాటాలని కోరారు. స్వచ్ఛ తెలంగాణ-స్వచ్ఛ శంకర్‌పల్లికై ప్రతిజ్ఞ కృతం కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

పాడిపశువులను శాస్త్రీయ పద్ధతిలో పెంచాలి


గున్‌గల్‌లో మాట్లాడుతున్న కొండల్‌రెడ్డి

యాచారం, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): పాడిపశువుల పెంపకంలో రైతులు పురాతన పద్ధతులకు స్వస్తిచెప్పి శాస్త్రీయ పద్ధతిలో పెంపకం చేయడంపై ప్రధానంగా దృష్టి సారించాలని పీవీ నర్సింహారావు వెటర్నరీ విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రార్ డాక్టర్ కొండల్‌రెడ్డి సూచించారు. శుక్రవారం యాచారం మండలం గున్‌గల్‌లో పాడిపశువుల పెంపకంపై మహిళా రైతులకు ఆయన అవగాహన కల్పించారు. పాడి ఉత్పత్తులపై రైతులు ప్రధానంగా దృష్టిసారిస్తే ఆర్థిక ఇబ్బందులు తీర్చుకోవడం ఎంతో సులువన్నారు. డాక్టర్ రత్నాకర్, డాక్టర్ శశికుమార్, డాక్టర్ సాహిత్యరాణి, మండల వ్యవసాయాధికారి రవినాథ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డును ఆక్రమిస్తే కఠిన చర్యలు

మొయినాబాద్ రూరల్, ఆగస్టు 8(ఆంధ్యజ్యోతి): హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న స్థలాన్ని కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ మొయిజుద్దీన్ హెచ్చరించారు. మున్సిపల్ పరిధిలోని హిమాయత్‌నగర్ చౌరస్తాలో గల హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిని ఆక్రమిస్తూ కొందరు వ్యాపారస్థులు నిర్మాణాలను చేపడుతుండగా కమిషనర్, చేవెళ్ల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సీఐ వెంకటేశంలు శుక్రవారం సిబ్బందితో కలిసి వెళ్లి నిర్మాణాలను తొలగించారు. మున్సిపల్ సెక్షన్‌వార్డు అధికారులు వెంకటేశ్వర్‌రెడ్డి, సంధ్య, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

పొరపాట్లు సరిచేసి.. కుల ధ్రువీకరణ పత్రం అందజేత

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



కొత్తగా జారీ చేసిన కుల ధ్రువీకరణ పత్రం

కేశంపేట, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): ఎనిమిదేళ్ల క్రితం తనకు ఎస్టీగా జారీ చేసిన కులధ్రువీకరణ పత్రాన్ని తాజాగా మీ సేవ కేంద్రంలో ప్రింట్ తీసుకొని చూడగా అందులో బీసీ అని ఉండడంతో ఖంగుతిన్న కేశంపేట మండలం వేముల నర్వ గ్రామానికి చెందిన జర్పుల శ్రీహరి అనే యువకుని ఆవేదనను 'ఎస్టీ యువకుడిని బీసీ అని చెబుతూ' శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురించింది. ఈమేరకు కేశంపేట తహసీల్దార్ అజంఅలీ స్పందించారు. కుల ధ్రువీకరణ పత్రంలో వచ్చిన పొరపాటును టెక్నికల్ డిపార్ట్‌మెంట్ దృష్టికి తీసుకుపోయారు. వారు వెంటనే పొరపాటును సరిచేశారు. దీంతో ఆ యువకుడు శుక్రవారం మీ సేవ కేంద్రంలో ప్రింట్ తీసుకోగా.. పొరపాట్లు లేని కులధ్రువీకరణ చేతికొచ్చింది.

వరలక్ష్మీ వ్రతాలు.. ప్రత్యేక పూజలు

శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా వరలక్ష్మీ వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయాలకు ఉదయం నుంచే భక్తులు పోటెత్తారు. ఐశ్వర్యం, సౌభాగ్యం, సంతానం, ఆయురారోగ్యాలను ప్రసాదించే అమ్మవారి విగ్రహాలను, చిత్రపటాలను పూలు, నగలు, నోట్ల హారాలతో అలంకరించి, చీర, పండ్లు పెట్టి పసుపు, కంకుమలతో పూజలు చేశారు. హిందూ సంప్రదాయం ప్రకారం పూజా మందిరాలు, ఆలయాలలో పూజలు చేశారు. కొందరు దంపతులు పూజారులను ఇంటికి పిలిచి, వ్రతాన్ని ఆచరించి, నైవేద్యాన్ని సమర్పించారు. తోటి ముత్తైదువులను పిలిచి వాయినాలు ఇచ్చి, ఆశీర్వాదం తీసుకున్నారు. కాగా, భక్తులు దుకాణాల్లో పూలు, పండ్లు, పూజా సామగ్రి కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఊరూవాడా సందడి నెలకొంది.



మొయినాబాద్ రూరల్ : పెద్దమంగళారంలో వరలక్ష్మీవ్రతంలో మహిళలు



షాద్‌నగర్ అర్బన్ : కన్యకా పరమేశ్వరి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం



షాబాద్ : శ్రీసరస్వతీ శిశుమందిర్‌లో మహిళలు



చేవెళ్ల : కొనగట్టు శివాలయంలో భక్తులు



యాచారం : ముత్యాలమ్మ ఆలయం ఆవరణలో వ్రతం నిర్వహిస్తున్న భక్తులు



కడ్తాల్: మైసిగండిలో నిర్వహించిన పూజల్లో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

'ఓటమి భయంతోనే బిహార్‌లో ఓట్ల తొలగింపు'

తలకొండపల్లి/ఇబ్రహీంపట్నం, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): బిహార్‌లో ఓడిపోతామనే భయంతోనే బీజేపీ ప్రభుత్వం కొన్నివర్గాల పేరుతో ఓట్లను తొలగించిందని, ఓట్ల ప్రక్షాళన పేరుతో ఇలా చేయడం తగదని దీన్ని సీపీఎం పూర్తిగా వ్యతిరేకిస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి.సామేల్ అన్నారు. ఈమేరకు ఇబ్రహీంపట్నంలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయకుండా అణచివేత ధోరణి అవలంబిస్తోందన్నారు. సీపీఎం ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యదర్శి ఎల్లేష్, పురుషోత్తం, గణేష్, సత్తన్న, జానీ తదితరులున్నారు. అలాగే బిహార్‌లో అధికారం కోసం బీజేపీ కుట్ర రాజకీయాలు సాగిస్తుందని సీపీఎం తలకొండపల్లి మండల కార్యదర్శి కురుమయ్య ఆరోపించారు. బీజేపీకి వ్యతిరేకమని భావించిన మైనార్టీలు, ప్రతిపక్షాలకు సంబంధించిన 64లక్షల ఓట్లను తొలిగించారన్నారు. తలకొండపల్లి మండల కేంద్రంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్‌ను అడ్డం పెట్టుకొని బీజేపీ బిహార్‌లో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్రప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు చేసిన తీర్మానాన్ని కేంద్రం ఆమోదించాలన్నారు.

ప్రైవేట్ ఫీ'జులుం'!

(ఐదో పేజీ తరువాయి)

కలిపి ఏడాదికి ఒక్కో విద్యార్థి నుంచి రూ. 80 వేల నుంచి రూ.2 లక్షల వరకు యాజమాన్యాలు వసూలు చేస్తున్నాయి. అయితే ఇంటర్ బోర్డుకు మాత్రం ఎలాంటి ఫీజులు చెల్లించకుండా అధికారులతో మాట్లాడుకొని సరిపుచ్చుతున్నారు.

జోరుగా వ్యాపారం

జిల్లాలోని జూనియర్ కళాశాలలో విద్యా వ్యాపారం జోరుగా సాగుతోంది. కాలేజీల్లో గ్రూపులను బట్టి భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారు. కార్పొరేట్ కళాశాలల్లో ఏసీ, నాన్ ఏసీ, ఐఐటీ, నీట్, జేఈఈ తదితర కోర్సుల పేర్లతో పెద్ద మొత్తంలో ఫీజులు గుంజుతున్నారు. కాగా, అనుమతులు లేకున్నా కాలేజీలో హాస్టల్ ఏర్పాటు చేసి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఫీజుల రూపంలో లక్షలాది రూపాయలు దోచేస్తున్నారు. అంతే కాకుండా ప్రాక్టికల్స్, ల్యాబ్స్, లైబ్రరీ ఫీజులు అంటూ ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. అయితే, కార్పొరేట్, ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు తమ ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నా పట్టించుకునే వారే లేరు.

సౌకర్యాలు అంతంత మాత్రమే

కళాశాల హాస్టళ్లలో సౌకర్యాలు కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయి. గాలి, వెలుతురు రాని ఇరుకైన గదుల్లో సామర్థ్యానికి మించి విద్యార్థులను ఉంచుతున్నారు. 100 మంది సామర్థ్యం గల భవనంలో 500 మందికి పైగా విద్యార్థులు ఉంటున్నారు. సరిపడా స్నానపు గదులు, మరుగుదొడ్లు ఉండక స్టూడెంట్స్ నానా ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు తమ అవసరాలను తీర్చుకునేందుకు బాత్‌రూంల వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొంది.

మానసిక ఒత్తిడిలో విద్యార్థులు

ఫీజులు చెల్లించాల్సిందేనని పదే పదే యాజమాన్యాలు ఒత్తిడి చేస్తుండటంతో విద్యార్థులు మానసిక ఒత్తిడిలో చిత్తవుతున్నారు. జిల్లాలో కొన్ని కార్పొరేట్ కళాశాలలు ఫీజు చెల్లించకుంటే విద్యార్థులను తరగతుల నుంచి బహిష్కరిసున్నారు. ఆరేమైసమ్మ పరిధిలోని ఓ ఇంటర్మీడియెట్ కాలేజీలో ఫీజుల కోసం విద్యార్థులను వేధింపులకు గురి చేస్తున్నారు. ఫీజు చెల్లిస్తేనే క్లాసులోకి రావాలని లేదంటే.. ఇంటికి వెళ్లిపోవాలని సూచిస్తున్నారు. ఫీజుల ఒత్తిడి భారంతో విద్యార్థులు అసహనానికి గురవుతున్నారు. ఇటీవలే కళాశాల ప్రిన్సిపాల్ ఫీజు చెల్లించని 40 మంది విద్యార్థులను పనిష్మెంట్ కింద క్లాస్ బయట నిలబెట్టి తర్వాత అందరిని ఇంటికి పంపించినట్లు విద్యార్థులు తెలిపారు. కొంత మంది విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా ఇంటర్మీడియట్ అధికారికి ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలుస్తోంది.

కాలేజీ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి



ప్రైవేట్, కార్పొరేట్ కాలేజీ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి. కార్పొరేట్ కాలేజీలు నిర్దేశించిన గడువులోగా ఫీజు చెల్లించకుంటే విద్యార్థులను వేధిస్తున్నారు. ఫీజు కట్టేంత వరకు కాలేజీకి రావొద్దంటూ బయటకు పంపిస్తున్నారు. రోజురోజుకూ వీరి ఆగడాలు మితిమీరిపోతున్నాయి. ఇంటర్ బోర్డు అధికారులు పట్టించుకోవడం లేదు. ఫీజులు వసూలు చేసేందుకు ప్రత్యేకంగా ఉద్యోగులను నియమించుకుంటున్నారు. ప్రైవేట్, కార్పొరేట్ కాలేజీల్లో ఫీజులను నియంత్రించాలి.

- శ్రీనివాస్‌రెడ్డి, ఎదిరె గ్రామం, జిల్లేడు చౌదరిగూడ మండలం

చర్యలు తీసుకుంటాం

ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్న ఇంటర్ కాలేజీలపై చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వం నిబంధనల మేరకు ఫీజులు తీసుకోవాలి. ఇప్పటికే కొన్ని కాలేజీలపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు ఫిర్యాదులు చేశారు. ఫీజుల విషయంలో విద్యార్థులను వేధిస్తే సహించేది లేదు.

- వెంక్యానాయక్, డీఐఈవో

ఊరూవాడా రాఖీ పౌర్ణమి సందడి

- జోరుగా రాఖీలు, మిఠాయిల విక్రయాలు
- ఆధునిక డిజైన్లలో రాఖీలు



ఆమనగల్లు : రాఖీలు కొనుగోలు చేస్తున్న మహిళలు, యువతులు

ఆమనగల్లు/చేవెళ్ల/షాబాద్/కందుకూరు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): రాఖీపౌర్ణమిని పురస్కరించుకొని రక్షాబంధన్ వేడుకలకు గ్రామాలు, పట్టణాల ప్రజలు సిద్ధమయ్యారు. సోదరులకు రాఖీలు కట్టేందుకు తోబుట్టువులు తమతమ పుట్టిళ్లకు చేరుకుంటున్నారు. నేడు(శనివారం) నిర్వహించే రాఖీ వేడుకలకు ప్రజలు శుక్రవారం నుంచే ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కాగా, మారుతున్న కాలానికనుగుణంగా రాఖీల రూపురేఖల్లోనూ సరికొత్త పోకడలు సంతరించుకొన్నాయి. ప్రతీయేటా రకరకాల రాఖీలు మార్కెట్లోకి వస్తున్నాయి. ప్రధాన రహదారులు, దుకాణాల్లో పెద్దఎత్తున రాఖీలు విక్రయానికి ఉంచారు. కాగా, రాఖీ డిజైన్, రకం, సైజులను బట్టి రూ.10 నుంచి రూ.500 వరకు లభ్యమవుతున్నాయి. కొన్నిచోట్ల వెండితో కూడిన రాఖీలను విక్రయిస్తున్నారు. ఈ యేడాది రాఖీల ధరలు చుక్కలనంటుతున్నాయి. గతం కంటే 15 నుంచి 30 శాతం వరకు ధరలు పెంచేశారు. ఇది ఆడపడుచులకు భారంగా మారింది. ఏబీవీపీ ఆధ్వర్యంలో చేవెళ్ల పట్టణ కేంద్రంలోని వివేకానంద జూనియర్ కళాశాల, కేజీబీవీలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా షాబాద్, నాగర్‌గూడ, హైతాబాద్‌లో రాఖీలు కొనేందుకు మహిళలు పెద్దఎత్తున దుకాణాలకు చేరుకున్నారు. అదే విధంగా స్వీట్‌షాపుల్లో కూడా రద్దీ నెలకొంది. కందుకూరులో రాఖీల విక్రయానికి ఆరు కేంద్రాలను ఏర్పాటు చేశారు.



శంకర్‌పల్లిలో రాఖీలు కొంటున్న మహిళలు



కందుకూరు : రాఖీల విక్రయాలు..

మొక్కల పెంపకంపైనే భావితరాల మనుగడ



మొక్కలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్

ఆమనగల్లు, ఆగ స్టు 8(ఆంధ్రజ్యోతి): మొక్కల పెంపకంపైనే భావితరాల మనుగడ ఆధారపడి ఉంద ని ఆమనగల్లు మున్సిపల్ కమిషనర్ శంక ర్ నాయక్ అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 7,9,11 వార్డులలో శుక్రవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. 15 వార్డుల్లో ఇంటికి ఆరు చొప్పున, పండ్ల, పూలమొక్కలను అందజేస్తున్నామని, మున్సిపాలిటీ పరిధిలో 50వేల మొక్కలు నాటాలని లక్ష్యం నిర్ణయించినట్లు చెప్పారు. మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు. అలాగే పర్యావరణ పరిరక్షణకు ప్రతీఒక్కరు పాటుపడాలని మిషన్‌భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని సేవాలాల్ ఘాట్ వద్ద శుక్రవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. బీఆర్‌ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు నేనావత్ పత్యనాయక్ ఆధ్వర్యంలో బంజార భవన్ ఆవరణలో వివిధ రకాల మొక్కలు నాటారు. గుత్తిబాలస్వామి, నిరంజన్‌గౌడ్, తదితరులున్నారు.


అట్టహాసంగా పత్యనాయక్ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న పత్యనాయక్

ఆమనగల్లు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): గిరిజన సంఘాల రాష్ట్ర నాయకుడు, బీఆర్‌ఎస్ ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు నేనావత్ పత్యనాయక్ జన్మదిన వేడుకలు ఆమనగల్లు పట్టణంలో శుక్రవారం అట్టహాసంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ఎదుట నిర్వహించిన వేడుకల్లో ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల మండలాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, గిరిజన సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు జైపాల్‌యాదవ్, జనార్దన్ రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ వెంకటేశ్, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పార్టీ నేతలతో కలిసి పత్యనాయక్ కేక్‌కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పత్యనాయక్ ను మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు పూలమాలలు, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్‌ఎస్ జిల్లా, మండల నాయకులు జైపాల్‌నాయక్, జోగు వీరయ్య, లాలయ్యగౌడ్, పద్మ నర్సింహ, పంతూనాయక్, శ్రీను నాయక్, గుత్తి బాలస్వామి, నిరంజన్ గౌడ్, ఉప్పల రాములు, సయ్యద్ ఖలీల్, కమటం వెంకటయ్య, వెంకటేశ్, రమేశ్ నాయక్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కిశోర్‌రెడ్డి బర్త్‌డే



ఎమ్మెల్యే కసిరెడ్డితో కలిసి కేక్ కట్ చేస్తున్న కాయితి కిశోర్ రెడ్డి

ఆమనగల్లు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ జిల్లా నాయకుడు కాయితి కిశోర్‌రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పెద్దాపూర్‌లో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, పీసీసీ అధికార ప్రతినిధి బాలాజీసింగ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నాయకులతో కలిసి కిశోర్‌రెడ్డి కేక్‌కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మండల నాయకులతో కలిసి పలుచోట్ల మొక్కలు నాటారు. కిశోర్‌రెడ్డిని నాయకులు సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండల, స్థానిక నాయకులు పర్వత్‌రెడ్డి, మోతిలాల్ నాయక్, శంకర్‌నాయక్, మల్లేశ్, ఎర్రయ్య, రాజు, శేఖర్, రామస్వామి, పాండునాయక్, జయంత్‌రెడ్డి, ఐలయ్య, జగన్, సురేశ్, పోలె రాజు, ప్రశాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు

కొందుర్గు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎస్సై రవీందర్‌నాయక్ అన్నారు. శుక్రవారం కొందుర్గు గ్రామానికి చెందిన గంట్ల బంటి సొంత నిధులతో పాఠశాల ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు.

మరో రెండు రోజులు..

(ఐదో పేజీ తరువాయి)

కలగకుండా అన్ని శాఖల అధికారులు అప్రమత్తతతో ఉండి పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశముందని కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో ఇంకా రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలకు అసౌకర్యం కలగకుండా మున్సిపల్ పరిధి, గ్రామీణ ప్రాంతాలలో అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే వర్షం పడే సమయంలో విద్యుత్ స్తంభాల సమీపంలో ఉండకూడదన్నారు. కాలువల ప్రవాహం అధికంగా ఉన్నప్పుడు రాకపోకలు జరగకుండా చూడాలని, క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉండి ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని తెలిపారు. వర్షాల నేపథ్యంలో ఆర్డీవోలు, తహసీల్దార్లు తమ పరిధిలో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేసుకోవాలని, ఎక్కడైనా వరదలు వచ్చి, పాత భవనాలు కూలినట్లయితే ప్రజలకు సమీపంలోని పంచాయతీ భవనాలు, కమ్యూనిటీహాళ్లలో ఆశ్రయం కల్పించాలన్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో విపత్తు సంభవించినప్పుడు హైడ్రా, డీఆర్‌ఎఫ్, ఆర్‌అండ్‌బీ, బృందాలకు సమాచారం అందించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో కలెక్టరేట్ కంట్రోల్ రూం నంబర్ 7993103347, 040-23237416కు కాల్ చేయాలని, ఈ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ తెలిపారు.

వర్షానికి పాక్షికంగా కూలిన ఇల్లు

కేశంపేట : ఇటీవల కురిసిన వర్షానికి మండల పరిధిలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన వెంకటమ్మ ఇల్లు పాక్షికంగా కూలింది. శుక్రవారం ఇన్‌చార్జి ఎంపీడీవో కిష్టయ్య గ్రామానికి వెళ్లి ఆ ఇంటిని పరిశీలించారు. ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తానని ఆయన తెలిపారు.

అలుగు పారుతున్న కొత్తచెరువు.. దెబ్బతింటున్న కల్వర్టు

కేశంపేట మండల పరిధిలోని కాకునూర్ గ్రామ సమీపంలో ఉన్న కొత్తచెరువు వద్ద ఉన్న కల్వర్టు ప్రమాదకరంగా మారింది. కాకునూర్- లేమామిడి గ్రామాల మధ్య ప్రధాన మంత్రి గ్రామీణ్ సడక్ యోజన పథకం కింద కొత్తచెరువు అలుగు వరకు బీటీ రోడ్డు వేశారు. చెరువు అలుగు వద్ద పనులు ఆపేశారు. అలుగుపారే సమయంలో నీరు ముందుకుపోవడంతోపాటు రోడ్డుగా వాడుకోవడానికి వస్తుందని గ్రామస్తులు రెండు పైపులు వేసి కల్వర్టు నిర్మించారు. వర్షాకాలంలో చెరువు అలుగుపారిన ప్రతీసారి కల్వర్టు కింద మట్టికొట్టుకుపోయి రోడ్డు దెబ్బతింటుంది. ఇటీవల వర్షాలకు కల్వర్టు కింద మట్టి కొట్టుకుపోయి రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



కేశంపేట మండలం ఇప్పలపల్లిలో కూలిన ఇంటిని పరిశీలిస్తున్న ఇన్‌చార్జి ఎంపీడీవో కిష్టయ్య

కేశంపేటలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు కేశంపేట మండలంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. కేశంపేట మండలంలో కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. తహసీల్దార్ ఆజంఅలీ మూడు రోజుల పాటు 24 గంటలు పనిచేసేలా సిబ్బందిని నియమించారు. శుక్రవారం ఉదయం నుంచి శనివారం ఉదయం వరకు ఆర్‌ఐ చెన్నకేశవులు సెల్‌నెంబర్: 9948044523, రికార్డ్ అసిస్టెంట్ జంగయ్య సెల్: 9912170411, శనివారం నుంచి ఆదివారం వరకు సీనియర్ అసిస్టెంట్ మశ్చేందర్ సెల్: 7799363553, జూనియర్ అసిస్టెంట్ శివ సెల్: 9398094490, ఆదివారం నుంచి సోమవారం వరకు జూనియర్ అసిస్టెంట్లు మహేష్ సెల్: 9441579527, జంగేశ్ సెల్: 9848206029 విధుల్లో పాల్గొంటారు.

నీట మునిగిన అండర్‌పాస్ బ్రిడ్జి

కొత్తూరు : భారీ వరాలకు కొత్తూరు అండర్‌పాస్ బ్రిడ్జి కింద పెద్ద ఎత్తున నీరు నిలిచింది. గురువారం సాయంత్రం నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకు అండర్ పాస్ బ్రిడ్జి కింద నుంచే వెళ్లే వాహనాలను దారి మళ్లించారు. ఎన్‌హెచ్ ఆర్‌ఐ అధికారులు జనరేటర్ల సహాయంతో నీటిని తొలగించడంతో తిరిగి రాకపోకలు కొనసాగాయి.

క్రైం కార్నర్

కుటుంబ కలహాలతో ఉరేసుకొని న్యాయవాది ఆత్మహత్య



నరేందర్‌గౌడ్ (ఫైల్)

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చెర్లపటేల్‌గూడలో ఓ న్యాయవాది కుటుంబ కలహాలతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం.. చెర్లపటేల్‌గూడకు చెందిన పండాల నరేందర్‌గౌడ్ (34) వృత్తిరీత్యా న్యాయవాది. ఇబ్రహీంపట్నం కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఆయనకు భార్య చందన, కుమారుడున్నారు. గురువారం రాత్రి వ్యవసాయ క్షేత్రానికని బయలుదేరిన ఆయన.. రాత్రి పొద్దుపోయినా ఇంటికి తిరిగి రాలేదు. శుక్రవారం ఉదయం వ్యవసాయ క్షేత్రంలోని ఓ రేకుల షెడ్డులో ఉరేసుకొని కనిపించాడు. కుటుంబ సభ్యులు ఇబ్రహీంపట్నంలోని సీహెచ్‌సీకి తరలించగా.. అప్పటికే ఆయన మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కల్వర్టులో పడి వ్యక్తి మృతి

- వర్షపు నీటితో నిండిపోవడంతో ఘోరం

మొయినాబాద్ రూరల్, ఆగస్టు 8(ఆంధ్యజ్యోతి): అధికారులు నిర్లక్ష్యంతో ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మొయినాబాద్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణఖేడ్ జిల్లా దామరగిద్ద మండల కేంద్రంనకు చెందిన ఇందప్ప(50) రెండు నెలల క్రితం జీవనోపాధి కోసం మొయినాబాద్ మున్సిపల్ పరిధి హిమాయత్‌నగర్‌కు వచ్చి భార్య అంజమ్మతో కలిసి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం రాత్రి 7గంటల సమయంలో ఇంటినుంచి బయటకు వెళ్లిన ఇందప్ప.. హిమాయత్‌నగర్ చౌరస్తాలోని సర్వోత్తం హోటల్లో భోజనం చేసేందుకు వెళ్లాడు. అయితే, గురువారం మధ్యాహ్నం నుంచి కురిసిన భారీ వర్షానికి హిమాయత్ నగర్ చౌరస్తా జలమయమైంది. దాంతో హోటల్ సమీపంలో ఉన్న కల్వర్టు పూర్తిగా నిండిపోయింది. ఎటువంటి సూచికబోర్డు లేకపోవడంతో గుర్తించని విధంగా మారింది. అయితే, ప్రమాదవశాత్తు కల్వర్టులో ఇందప్ప పడటంతో మృతిచెందాడు. ఉదయం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. తన భర్త మృతి పట్ల ఎవరిపైనా అనుమానం లేదని భార్య అంజమ్మ పోలీసులకిచ్చిన ఫిర్యాదులో పేర్కొంది.

కల్వర్టు కబ్జాతో

కాగా, చిన్నపాటి వర్షం కురిస్తే హిమాయత్ నగర్ చౌరస్తా చెరువును తలపిస్తుంటుంది. అయితే, చౌరస్తాలో వర్షపు నీరు వెళ్లేందుకు వీలులేకుండా కల్వర్టు కబ్జాకు గురైంది. గురువారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి రోడ్డంతా చెరువును తలపించగా కల్వర్టు కూడా కనిపించకుండలేనంతగా నీటితో నిండిపోయింది. అక్కడ ఎటువంటి సూచిక బోర్డులు లేకపోవడంతో గుర్తించలేని ఇందప్ప అందులోపడి మృత్యువాత పడ్డాడు. ఇందప్ప కుటుంబానికి కల్వర్టు కబ్జా చేసిన దుకాణదారులు ఆర్థిక సహాయం చేయాలని పలువురు కోరుతున్నారు. అంతేకాకుండా కల్వర్టును కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

బైక్‌ను ఢీకొన్న ట్రాక్టర్.. వ్యక్తి మృతి

మాడ్గుల, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): ట్రాక్టర్ రివర్స్ తీస్తుండటంతో బైక్‌ను ఢీకొంది. దాంతో వ్యక్తి మృతిచెందాడు. ఇర్విన్ గ్రామపంచాయతీ నుంచి ట్రాక్టర్‌లో యూరియా బస్తాలు నింపుకొని చౌటకుంట తండాకు వెళుతుండగా.. చౌటకుంట తండా-గంగ్యానాయక్ తండాల మార్గమధ్యలోని గుంతలో దిగబడింది. అదే సమయంలో మండలంలోని నర్సంపల్లికి చెందిన పోలే మొగులయ్య(45), తన భార్య, అన్న కుమారుడితో కలిసి బైక్‌పై ఇర్విన్‌కు బ్యాంకు పని మీద వెళ్లి వస్తున్నారు. ఈక్రమంలో ట్రాక్టర్ రివర్స్ తీస్తుండగా బైక్‌ను ఢీకొట్టింది. బైక్‌పై మధ్యలో కూర్చున్న మొగులయ్య కిందపడటంతో తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు మృతదేహాన్ని కల్వకుర్తి ఆస్పత్రికి తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ వేణుగోపాల్ తెలిపారు.

రూ.30 లక్షలతో ఎల్లమ్మ ఆలయంలో కల్యాణ మండపం నిర్మాణం



కల్యాణ మండపం ప్రారంభోత్సవంలో తూళ్ల వీరేందర్‌గౌడ్ దంపతులు

ఆదిభట్ల, ఆగస్టు 8(ఆంధ్ర జ్యోతి): తుక్కుగూడ మున్సిపల్ పరిధిలోని రావిర్యాల సూర్యగిరి ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో కల్యాణ మండపం నిర్మాణానికి బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడైన రావిర్యా ల గ్రామానికి చెందిన కాటం భాస్కర్‌గౌడ్ సొంత డబ్బు రూ.30లక్షలు వెచ్చించి కల్యాణ మండపాన్ని నిర్మించారు. శుక్రవారం రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్‌గౌడ్ తన సతీమణి దివ్యశ్రీతో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ భక్తులకు ఉపయోగపడేలా మండపం నిర్మించడం శుభపరిణామమని, అమ్మవారే భాస్కర్‌గౌడ్‌తో ఈ పని చేయించారని భావిస్తున్నట్లు చెప్పారు. ఆలయ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం, ఈవో మోహన్‌రావు, కాటం భాస్కర్‌గౌడ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తిరుపతిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మధుసూదన్‌రెడ్డి



షాబాద్, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సీఎం సోదరుడు, కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎనుముల తిరుపతిరెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం నగరంలోని ఆయన నివాసంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా పండుగ సాయన్న జయంతి

తలకొండపల్లి/కందుకూరు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): తలకొండపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ప్రజానాయకుడు పండుగ సాయన్న జయంతిని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మండలాధ్యక్షుడు బొళ్ల యాదగిరి అధ్యక్షతన నిర్వహించిన వేడుకల్లో ముదిరాజ్ సంఘం నాయకులు, మత్స్య కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముదిరాజ్ సంఘం గ్రామ మాజీ అధ్యక్షుడు నూకం ముదిరాజ్, పద్మ, దశరథ్ ముదిరాజ్, రామచంద్రయ్య, నరేశ్, శేఖర్, నరసింహ, ఇంద్రయ్య, శంకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. పోరాట జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు ఎం.జయేందర్‌ముదిరాజ్, కాకి దశరథం ముదిరాజ్‌లు డిమాండ్ చేశారు. సంఘం కందుకూరు మండల శాఖ అధ్యక్షుడు పిట్టల పాండుముదిరాజ్ ఆధ్వర్యంలో హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నాయకులు కాకి రాములు, కె.సురేందర్, కల్లి సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

కురుమ సంఘం గ్రామ కార్యవర్గం

కందుకూరు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): కందుకూరు గ్రామ కురుమ సంఘ కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సత్తయ్య, మండల శాఖ అధ్యక్షుడు పాండులు శుక్రవారం ప్రకటించారు. అధ్యక్షుడిగా పాముల శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా ఎగ్గిడి జగదీష్, కందడి నర్సింహ, ప్రధాన కార్యదర్శిగా పాములు కృష్ణ, తదితరులను ఎన్నుకున్నారు.